teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 144 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 18 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‘5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎత్తివేసిన ఈసీ

ఎన్నికల ప్రక్రియ ముగియడంతో నిర్ణయం అధికారిక ప్రకటన విడుదల చేసిన ఎన్నికల కమిషన్







## తుది అంకానికి ఉద్యోగుల కుల వివరాల సేకరణ

45 విభాగాల డేటా కోసం బీసీ కమిషన్ ప్రత్యేక సమావేశాలు

345 ప్రభుత్వ విభాగాల నుంచి వివరాల సమర్పణ

390 విభాగాల్లో అత్యధిక డేటాను అందించినట్లు వెల్లడి

డేటా ఇవ్వని 45 విభాగాలపై దృష్టి

ఆయా శాఖల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

సీడ్ పథకంపై త్వరలో సమగ్ర నివేదిక

.. వివరాలు 2లో



## గిగ్ వర్కర్స్ చట్టానికి మంత్రివర్గం ఆమోదం

3 లక్షల మందికి ప్రత్యేక బోర్డు

సంక్షేమ నిధితో సామాజిక భద్రత

నియమాలు ఉల్లంఘిస్తే జరిమానాలు

.. వివరాలు 3లో



# గ్రామ పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

### ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు కోర్టు తీర్పు తర్వాత

- బీసీలకు పార్టీ తరఫున 42 శాతం టికెట్లు ఇవ్వాలని తీర్మానం
- ప్రజాకవి అందెశ్రీకి ఘన నివాళి
- జయ జయహే గీతాన్ని పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని నిర్ణయం
- త్వరలో స్థానిక ఎన్నికల నగారా మోగే అవకాశం

02




## నిర్ణయం తీసుకుంటారా.. మేం తీసుకోవాలా..?

### కోర్టు ధిక్కారం కింద జైలుకు పంపుతాం..

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం

ఎమ్మెల్యేల అనర్హత విచారణ విషయంలో సీరియస్

అనంతరం 4 వారాలకు కేసు విచారణ వాయిదా



2

## ఐబొమ్మ మాస్టర్ మైండ్ అరెస్ట్

### సీపీ సజ్జనార్ కీలక ప్రకటన

- నిర్వాహకుడు ఇమ్మడి రవిపై ఐదు కేసులు నమోదు
- రవి హార్డ్ డిస్క్‌లో 21 వేల సినిమాలు రికవరీ
- పైరసీ, బెట్టింగ్‌ల ద్వారా రూ.20 కోట్లు ఆర్జించినట్లు వెల్లడి
- 50 లక్షల మంది ఐబొమ్మ యూజర్ల డేటా రవి వద్ద లభ్యం
- డార్క్ వెబ్‌లో విక్రయంపై దర్యాప్తు
- పోలీసుల సొంత నెట్‌వర్క్ ద్వారానే అరెస్ట్
- భార్య సమాచారం అందించిన ప్రచారాన్ని ఖండించిన సీపీ






3



## సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదం

- 45 మంది హైదరాబాద్ యాత్రికులు మృతి
- ముఫరహత్ ప్రాంతంలో ఘోర దుర్ఘటన
- మృతులు ఎక్కువగా హైదరాబాద్ వాసులేనని సమాచారం
- విషాదంపై కేటీఆర్ దిగ్భ్రాంతి

02



## తాత్కాలిక పరిష్కారాలతో కాలుష్యాన్ని ఆపలేం..

- నిర్మాణాలపై నిషేధానికి సుప్రీంకోర్టు నిరాకరణ
- నవంబర్ 19లోగా ప్రణాళికతో రావాలని కేంద్రానికి ఆదేశం



02

## ఇంధన భద్రతను పటిష్టం చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం

**అమెరికాతో చారిత్రక ఎల్‌పీజీ దిగుమతికి ఒప్పందం**

**కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పురి వెల్లడి**

న్యూ ఢిల్లీ, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): దేశీయంగా ఇంధన భద్రతను పటిష్టం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా నుంచి ఎల్‌పీజీ దిగుమతికి సంబంధించి సోమవారం మొదటి నిర్మాణాత్మక, చారిత్రాత్మక, దీర్ఘకాలిక ఒప్పందంపై సంతకం చేసినట్టు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి అన్నారు. ఈ ఒప్పందం

మిగతా 2 లో






2

## ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ అమ్మకాలు

నిబంధనలు ఉల్లంఘించిన రిటైల్ షాపులపై డీసీఏ దాడులు

**196 మెడికల్ షాపులకు డీసీఏ నోటీసులు**

## రైల్వే స్టేషన్లలో కేఎఫ్‌సీ, పిజ్జా హట్ ఔట్‌లెట్స్

- క్యాటరింగ్ పాలసీని సవరిస్తూ రైల్వే బోర్డు నిర్ణయం
- తాజాగా ఆయా జోన్లకు సర్క్యులర్ జారీ
- ఈ ఔట్‌లెట్లకు ఐదేళ్ల ఒప్పందం




03

## అంగన్వాడీ చిన్నారుల కోసం వినూత్న కార్యక్రమం



03

- పోషకాహార లోప రహిత తెలంగాణ నిర్మాణానికి శ్రీకారం
- ప్రతిరోజు 100 మి.లీ విజయ పాలను అందించడమే లక్ష్యం
- పైలట్ ప్రాజెక్టుగా ములుగులో ప్రారంభమైన కార్యక్రమం

## వాట్సప్‌లో మీసేవ కార్యకలాపాలు


- పోషకాహార లోప రహిత తెలంగాణ నిర్మాణానికి శ్రీకారం
- ప్రతిరోజు 100 మి.లీ విజయ పాలను అందించడమే లక్ష్యం
- పైలట్ ప్రాజెక్టుగా ములుగులో ప్రారంభమైన కార్యక్రమం

# కొమురవెల్లి మల్లన్న స్వామి జాతర తేదీల ఖరారు

## డిసెంబర్ 14న మల్లిఖార్జున స్వామి కల్యాణోత్సవం

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటన

## ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ




హైదరాబాద్, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజల ఇలవేల్పు కొమురవెల్లి మల్లన్న స్వామి కళ్యాణం, జాతర తేదీలు వచ్చేసాయి. ఈ మేరకు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటన జారీ చేసారు. కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి కల్యాణోత్సవం డిసెంబర్ 14 ఉదయం 10.45 నిముషాలకు జరగుతుందని దేవాదాయ శాఖ తెలిపింది. అలాగే స్వామి వారి జాతర 2026 జనవరి 14 నుంచి 18 వరకు జరగనుందని ప్రకటించింది. స్వామి వారి కల్యాణోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందించనున్నారు. ఇక ప్రతి ఏడాది కొమురవెల్లి మహా జాతర సంక్రాంతి పండగ నుంచి శివరాత్రి వరకు రెండు నెలల పాటు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే.

# ఐ-బొమ్మ సేవలు శాశ్వతంగా నిలిపివేత

## వెబ్‌సైట్ నుంచి అధికారిక ప్రకటన

## రవిని చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు




హైదరాబాద్, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): కొత్త సినిమాలు, ఓటీటీ వేదికల్లోని కంటెంట్‌ను పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న ఐ-బొమ్మ ప్రధాన నిందితుడు ఇమ్మడి రవిని ఎట్టకేలకు హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐ-బొమ్మ, బప్పం, ఐ-విన్, బప్పం టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు రూపొందించి కొన్నేళ్లుగా సినిమాను పైరసీ చేస్తున్నారు. తాజాగా అతన్ని అదుపులోకి తీసుకొని నాంపల్లి న్యాయస్థానంలో హాజరుపర్చగా రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. తాజాగా ఐ-బొమ్మ వెబ్‌సైట్ నుంచి అధికారికంగా ఓ మెసేజ్ రిలీజ్ చేశారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసనే అనుకుంటున్నాం. మొదటి నుంచి మాకు అనేకమంది విశ్వసనీయ అభిమానులు ఉన్నారు. ఏదేమైనా, మా సేవలను దేశంలో శాశ్వతంగా నిలిపేస్తున్నాం మా సేవలను నిలిపివేస్తున్నందుకు చింతిస్తున్నాం అందుకు క్షమాపణలు కోరుతున్నాం ఐ-బొమ్మ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు.

# సౌదీ బస్సు ప్రమాద మృతుల రూ. 5 లక్షల చొప్పున పరిహారం

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

## ప్రభుత్వ ప్రతినిధుల బృందాన్ని సౌదీకి పంపాలని తీర్మానం




తెలంగాణ బ్యూరో, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణకు చెందిన 45 మంది సజీవ దహనం అయిన సంగతి తెలిసిందే. మృతులంతా హైదరాబాద్ నగరానికి చెందిన వారే. కాగా ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, %వీ×వీ% ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఒక అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధుల బృందాన్ని సౌదీకి పంపాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మృత దేహాలను అక్కడే ఖననం చేయాలని, ఇందుకోసం బాధిత కుటుంబాల్లో ఇద్దరిని చొప్పున సౌదీ తీసుకు వెళ్ళాలని నిర్ణయించింది.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎత్తివేసిన ఈసీ

హైదరాబాద్, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో, ఎన్నికల కమిషన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను వెంటనే ఎత్తివేసింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి అమల్లో ఉన్న ఎమ్ సీసీ, ఉప ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో ఇకపై వర్తించదు అని భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది.

# ఐబొమ్మ మాస్టర్ మైండ్ అరెస్ట్



హైదరాబాద్, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): పైరసీ అనే భూతం ప్రపంచాన్ని పట్టి పీడిస్తోందని హైదరాబాద్ సీపీ వీ.సీ సజ్జనార్ అన్నారు. పైరసీ మాస్టర్ మైండ్ ఐబొమ్మ, బప్పం టీవీ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేశామని వెల్లడిచారు. సోమవారం ఉదయం సీపీ సజ్జనార్ ను టాలీవుడ్ స్టార్స్ కలిశారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, చిరంజీవి, నాగార్జున, రాజమౌళి తదితర సినీ పెద్దలు సీపీని కలిశారు. ఈ సందర్భగా మీడియాతో మాట్లాడిన సజ్జనార్ ఇమ్మడి రవిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో మొత్తం ఐదు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. గత ఆగస్టు 30న తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు చేపట్టామని ఈక్రమంలో ఇమ్మడి రవిని అరెస్టు చేసి ఐటీ యాక్ట్, కాపీ రైట్ చట్టాల కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. అంతకు ముందు పైరసీ కేసులో శివరాజ్, ప్రశాంత్ అనే మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి పైరసీకి సంబంధించిన పలు కీలక వివరాలు సేకరించామన్నారు.

**రవి హార్డ్ డిస్క్ లో 21 వేల సినిమాలు:**

ఇమ్మడి రవి సమాజానికి పైరసీతో నష్టం కలిగించడం ఒక ఎత్తైతే వాటిలో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ రెండు రకాలుగా నష్టం కలిగించాడని వెల్లడించారు. పైరసీకి సంబంధించిన ఒక వెబ్ సైట్ బ్లాక్ చేస్తే మరో మిర్రర్ వెబ్ సైట్ ప్రారంభించారని ఇలా 65 మిర్రర్ వెబ్ సైట్స్ చేశారని, రవిని అదుపులోకి తీసుకుని దర్యాప్తులో భాగంగా ఆయన హార్డ్ డిస్క్ రికవరీ చేస్తే అందులో 21 వేల సినిమాలు ఉన్నాయన్నారు. 1972లో వచ్చిన గాడ్ ఫాదర్ అనే మూవీ నుంచి ఇటీవల వచ్చి ఓజీ వరకు ఆయన హార్డ్ డిస్క్ లో ఉన్నాయన్నారు. బాలీవుడ్, టాలీవుడ్ మూవీలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు పైరసీ, బెట్టింగ్ ల ద్వారా ఇప్పటి వరకు రూ.20 కోట్లు ఆర్జించానని వెల్లడించారని అందులో రూ.3 కోట్లు సీజ్ చేశామన్నారు. ఇమ్మడి రవి ఆర్థిక లావాదేవీల కూపీ లాగేందుకు ఆయనను పోలీస్ కస్టడీకి కోరామన్నారు.

**ఐబొమ్మ యూజ్ చేసిన 50 లక్షల మంది డేటా:**

ఈ కేసులో అంతర్జాతీయ సంబంధాలు ఉన్నాయని విదేశాల దేశాల నుంచి ఈ వెబ్ సైట్స్ ఆపరేట్ చేశారని అందువల్ల ఈ కేసులో సీబీఐ, ఈడీని అప్రమత్తం చేశామన్నారు. పైరసీ వెబ్ సైట్లను సందర్శించిన వారికి చెందిన దాదాపు 50 లక్షల మందికి చెందిన డేటా మొత్తం ఇమ్మడి రవి వద్ద ఉందని ఈ డేటాను డార్క్ వెబ్ సైట్లు, సైబర్ నేరాల ముఠాలకు అమ్ముకున్నారని వెల్లడించారు. డేటా చోరీ జరగడం వల్ల ప్రజలకు కూడా వేల కోట్ల నష్టం జరిగిందని ఈ డేటా అంతా ఇలాంటి వారి వద్ద ఉండటం ప్రమాదకరం అన్నారు.




**కరేబియన్ కంట్రీలో పౌరసత్వం:**

విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివారని ఇతను మొదటి నుంచి మారు పేర్లు పెట్టుకున్నారు. తొలుత మహారాష్ట్రలో ప్రహ్లాద్ కుమార్ వెల్లెల్ల అనే పేరుతో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు తీసుకున్నారు. ఆ తర్వాత ఇదే పేరుతో ఆంధ్రప్రదేశ్ లోనూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నారు. ఇతడికి మొదటి నుంచి క్రిమినల్ మైండ్ సెట్ ఉందని అలాగే డేటా విషయంలో ఆయనకు మంచి పట్టు ఉందని చెప్పారు. కరేబియన్ దీవుల్లోని సెయింట్ నేవీ అనే దేశం పౌరసత్వం పొందారని చెప్పారు. ఇతను 2019 నుంచి ఐబొమ్మ వెబ్ సైట్ ను నడుపుతున్నారని ఈ వెబ్ సైట్ ను సందర్శించిన వారి డేటా మొత్తం ఇతని వద్ద ఉందని తెలిపారు. ఉదయం విడుదలయ్యే సినిమాను సాయంత్రానికి తన వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయడం ద్వారా ప్రజలను ఆకట్టుకున్నారని తెలిపారు. ఐబొమ్మ రవి వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్ లో ఆరితేరారని, ఒక సైట్ ను బ్లాక్ చేస్తే మరో సైట్ ను డెవలప్ చేస్తాడని చెప్పారు. సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని చెప్పారు. ఫ్రాన్స్ లో ఉంటున్న రవి అమెరికా, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, థాయ్ లాండ్, దుబాయ్ లో తిరిగేవారని చెప్పారు. ఆయన నెట్ వర్క్ లో ఉన్న మిగతా వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామన్నారు. ఈ కేసు చేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా ఇలాంటి పైరసీ వెబ్ సైట్లను ప్రోత్సహించవద్దని చెప్పారు.

**పోలీసులను చాలెంజ్ చేస్తే ఏమవుతుందో తెలిసిందే?**

దమ్ముంటే తనను పోలీసులు పట్టుకోవాలంటూ గతంలో ఇమ్మడి రవి చేసిన చాలెంజ్ పై సజ్జనార్ స్పందించారు. పోలీసులను సవాల్ చేసిన రవి ఇప్పుడు ఎక్కడున్నారు? పోలీసులను, ప్రభుత్వాన్ని చాలెంజ్ చేస్తే ఏమవుతుందో ఇమ్మడి రవి అరెస్టుతో అర్థం చేసుకోవాలన్నారు. ఎవరు కూడా చట్టానికి అతీతులు కాదన్నారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన రవి ఇప్పుడు అరెస్టు అయ్యారని చెప్పారు. ఇమ్మడి రవి సమాచారం ఆయన భార్యనే పోలీసులకు చేరవేసిందని అందువల్లే హైదరాబాద్ కు వచ్చిన రవిని పోలీసులు పట్టుకున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని సజ్జనార్ ఖండించారు. హైదరాబాద్ పోలీసులకు దశాబ్దాలుగా మంచి నెట్ వర్క్ ఉందని సొంత నెట్ వర్క్ విచారణలో భాగంగానే ఇమ్మడి రవి అరెస్టు అయ్యారన్నారు.

# రైల్వే స్టేషన్లలో కేఎఫ్‌సీ, పిజ్జా హట్ ఔట్‌లెట్స్

తెలంగాణ బ్యూరో, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): ఇకపై దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లలో మెక్‌డొనాల్డ్స్, కేఎఫ్‌సీ, పిజ్జా హట్, బాస్కిన్ రాబిన్స్, బికనీర్‌వాలా, హల్దీరామ్స్ వంటి ఔట్‌లెట్స్ అందుబాటులోకి రానున్నాయి. సౌత్ సెంట్రల్ రైల్వే చేసిన ప్రతిపాదన ఆధారంగా క్యాటరింగ్ పాలసీని సవరిస్తూ రైల్వే బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా ఆయా జోన్లకు సూచనలు చేస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సింగిల్ బ్రాండ్ ఔట్‌లెట్లను కంపెనీలు స్వయంగా నడపవచ్చు లేదా ఫ్రాంచైజీల ద్వారా నిర్వహించవచ్చు. అయితే ఎంపిక విధానం మాత్రం ప్రస్తుత ఈ-అక్షన్ విధానంపైనే జరుగుతుంది. ఈ ఔట్‌లెట్లకు ఐదేళ్ల ఒప్పందం ఉంటుంది. కనీస లైసెన్స్ ఫీజు ప్రస్తుత నిబంధనల ప్రకారమే కొనసాగుతాయి. సింగిల్-బ్రాండ్ ఔట్‌లెట్‌లను ఆమోదించే ముందు ప్రయాణికుల డిమాండ్, అందుబాటులో ఉన్న స్థలం, సాధ్యాసాధ్యాలు వంటి అంశాలను అంచనా వేయాలని రైల్వే జోన్‌లకు సూచించారు. అయితే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, స్వాతంత్ర్య సమరయోధులు, రైల్వే భూసమీకరణలో భూమి కోల్పోయిన వారికి ఉన్న కోటాపై ఈ ప్రీమియం ఔట్‌లెట్ల వల్ల ప్రభావం పడదు.

# వాట్సప్‌లో మీసేవ కార్యకలాపాలు

హైదరాబాద్, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ సేవలను ప్రజలకు మరితం సులభతరం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఈరోజు వాట్సప్‌లో మీసేవల కార్యకలాపాల్ని ప్రారంభించనుంది. తద్వారా వంద రకాల సేవలను ఒక్క క్లిక్‌తో అందుబాటులోకి రానున్నాయి. రేషన్ కార్డుల జారీ, రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్, పంటల మార్కెట్ ధరలు, దైవ దర్శనాలు, విద్యార్థి హాజరు, ఇలా ఎన్నో రకాల సేవలను వాట్సప్ ద్వారా ఇట్టే పొందే వెసులుబాటు తీసుకొస్తోంది.




# అంగన్వాడీ చిన్నారుల కోసం వినూత్న కార్యక్రమం

తెలంగాణ బ్యూరో, నవంబర్ 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించి, పోషకాహార లోపరహిత తెలంగాణను నిర్మించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ప్రీ స్కూల్ చిన్నారుల కోసం దేశంలోనే తొలిసారిగా ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా, ములుగు జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకుని, అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీస్కూల్ చిన్నారులకు ప్రతిరోజు 100 మిల్లీలీటర్ల (మి.లీ) విజయ పాలను ఉచితంగా అందించే కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించింది. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈ పైలట్ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించి, చిన్నారులకు స్వయంగా పాలు పంపిణీ చేశారు.

**వెనుకబాటుతనం వల్లే ములుగు ఎంపిక:**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికంగా వెనుకబాటుతనంతో ఉన్న ములుగు జిల్లాను ఈ కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పథకం విజయవంతం అయితే, దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను పోషకాహార లోప రహిత రాష్ట్రంగా మార్చడమే మా లక్ష్యం. అందులో భాగంగానే ప్రీస్కూల్ చిన్నారులకు పాలను పంపిణీ చేస్తున్నాం. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీల పాత్ర వహించాలి. తల్లిదండ్రులను కలిసి అంగన్వాడీ సేవలపై అవగాహన కల్పించాలి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మన అంగన్వాడీ కేంద్రాలు పని చేయాలి అని మంత్రి సీతక్క సూచించారు. అంగన్వాడీలు అంకితభావంతో కృషి చేసి, అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలని కోరారు.

**బాల్య వివాహాల పై ఉక్కుపాదం, వృద్ధుల సంరక్షణకు చట్టం:**

అనంతరం, వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడుతూ, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే పిల్లల నుండి ఆస్తులను జప్తు చేసి, తిరిగి తల్లిదండ్రుల పేరు మీద మార్పిడి చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే, బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. బాల్య వివాహాలు పిల్లల అభివృద్ధికి విఘాతమని పేర్కొంటూ, ములుగును బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని సీడీపీఓలులు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లకు సూచించారు.



